ఆకాశవాణి : హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 26.09.2024 సాయంత్రం 6-10 గంటలు

ముఖ్యాంశాలు

1.పేదలకు ఆధునిక , మెరుగైన వైద్యాన్ని అందుబాటులోకి తేవడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు.

2.తెలంగాణ యువత భవిత కోసం రాష్ట్ర ప్రభుత్వం విస్తృత చర్యలు చేపట్టిందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి వెల్లడించారు.

3.ప్రభుత్వ ఉద్యోగాల్లో చేరిన ఇంజనీర్లు నిబద్ధతతో పనిచేసి రాష్ట్రాభివృద్ధికి తోడ్పడాలని రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కోరారు.

4.కేంద్ర ప్రభుత్వ పథకాలను గ్రామీణ ప్రజలకు సకాలంలో అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని నాగర్‌కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి పిలుపునిచ్చారు.

సీఎం – పేదలకు మెరుగైన వైద్యం

పేదలకు మెరుగైన వైద్యాన్ని అందుబాటులోకి తేవడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్ విద్యానగర్ లోని దుర్గాబాయ్ దేశ్ ముఖ్ ఆసుపత్రిలో రెనోవా క్యాన్సర్ కేంద్రాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లడుతూ.. అతి తక్కువ ఖర్చుతో పేదలకు ఆధునిక , మెరుగైన వైద్యం అందుబాటులోకి తేవడానికి కృషి చేస్తున్నామన్నారు. వీలైనంత వరకు వైద్య సహాయం అందుబాటులోకి తెస్తామన్నారు. ప్రస్తుత సమాజానికి నాణ్యమైన విద్య

అందించవలసి ఉందన్నారు. క్యాన్సర్ తో అనేక మంది మృతి చెందుతున్నారని ముఖ్యమంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. ఆధునిక వైద్యాన్ని అందుబాటులోకి తేవడం ద్వారా మరణాలు తగ్గించవలసి ఉందన్నారు. త్వరలోనే రాష్ట్ర ప్రజలందరికి కుటుంబ డిజిటల్ కార్డులు అందించబోతున్నామన్నారు. ప్రభుత్వం సంక్షేమానికి కట్టుబడి ఉందని, అదే స్థాయిలో అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లడానికి చర్యలు వేగవంతం చేశామన్నారు. కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ , ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ తదితరులు పాల్గొన్నారు.

( డెస్క్)

పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

తెలంగాణ యువత భవిత కోసం  రాష్ట్ర ప్రభుత్వం విస్తృత చర్యలు చేపట్టిందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. నిరుద్యోగులకు నైపుణ్య విద్య అందించడానికి స్కిల్ యునివర్సిటిని ఏర్పాటు చేసిందన్నారు.రానున్న రోజుల్లో అన్ని  జిల్లా కేంద్రాల్లో స్కిల్ డెవలప్మెంట్ కాలేజీలను ఏర్పాటు చేయబోతున్నామని ప్రకటించారు. యూసుఫ్ గూడ లో జరిగిన స్వచ్ఛతా హి సేవ" కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి  మాట్లాడుతూ...  ప్రపంచ వ్యాప్తంగా ఉన్న పెట్టుబడిదారులను ఆకర్షించడంతో అగ్రగామి గమ్యస్థానంగా తెలంగాణాను తీర్చిదిద్దడం కోసం కృషి కొనసాగుతుందన్నారు. స్థానికంగాను,  విశ్వవ్యాప్తంగాను,  సులభంగా ఉద్యోగాలు పొందడానికి కావలసిన ప్రపంచ స్థాయి నైపుణ్యాలను తెలంగాణా యువకుల్లో పెంపొందించాలన్నది  ప్రభుత్వ లక్ష్యం పేర్కొన్నారు.

( ప్రెస్ నోట్)

కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

కొత్తగా నియామకమైన ఇంజనీర్లు మోక్షగుండం విశ్వేశ్వరయ్యను ఆదర్శంగా తీసుకొని  తమ మెరుగైన భవిష్యత్ ను తీర్చిదిద్దుకోవాలని  మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సూచించారు. నేషనల్ అకాడెమీ ఆఫ్

కన్ స్ట్రక్షన్ లో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా ఎంపికైన 156 మంది ఆర్ అండ్ బీ శాఖ ఇంజనీర్లకు ఒరియెంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మంత్రి పాల్గొని కొత్తగా నియామకమైన ఇంజనీర్లకు మార్గనిర్ధేశనం చేశారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో చేరిన ఇంజనీర్లు నిబద్ధతతో పని చేసి రాష్ట్రాభివృద్ధికి తోడ్పడాలన్నారు.

( ప్రెస్ నోట్)

సిద్దిపేట - మంత్రి కొండా సురేఖ

సిద్దిపేట జిల్లా దుబ్బాక పట్టణంలో కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీ రఘునందన్ రావు , ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ.. ప్రభుత్వం అమలు జరుపుతున్న అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు అందించడంలో అందరూ భాగస్వామ్యం కావాలన్నారు. రాజకీయాలకు అతీతంగా లబ్దిదారుకలు ప్రయోజనం కలిగించవలసి ఉందన్నారు. ప్రభుత్వంలో జరిగే అభివృద్ధి కార్యక్రమాల్లో కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జీలు పాల్గొంటారని తెలిపారు.

(పిటీసీ)

కిషన్ రెడ్డి

హైడ్రా కూల్చివేతలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి లేఖ రాశారు. కూల్చివేతల విషయంలో ప్రభుత్వానికి సామాజిక బాధ్యత ఉండాలని సూచించారు. ప్రభుత్వాలే అనుమతులిచ్చి కూల్చివేస్తే పేద మధ్య తరగతి వారి పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. జీహెచ్ ఎంసీ , హెచ్ఎం డిఏ అనుమతులను తప్పు అని హైడ్రా ఎలా చెబుతుందన్నారు. కూల్చివేతలకు ముందు బాధితులతో చర్చించాలని కోరారు.

( డెస్క్)

సీఎం – చాకలి ఐలమ్మ

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు , వీరనారి చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా జూబ్లీహిల్స్ నివాసంలో ఆమె చిత్రపటానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులు అర్పించారు. ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ , ఎమ్మెల్యే శ్రీగణేష్ తదితరులు ఐలమ్మ చిత్ర పటానికి నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా చాకలి ఐలమ్మ జయంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహించారు. పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు జయంతి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. భూమికోసం, భుక్తి కోసం పోరాటం చేసిన వీరనారి చాకలి ఐలమ్మ జీవితం భావితరాలకు స్ఫూర్తి అని అన్నారు. హైదరాబాద్ కలెక్టరేట్ తో పాటుగా నల్లగొండ , నాగర్ కర్నూల్ , పెద్దపల్లి , వరంగల్, జనగామ, సిరిసిల్ల, మహబూబాబాద్, నిర్మల్, ఆదిలాబాద్, కరీంనగర్, హన్మకొండ జిల్లాల్లో ఐలమ్మ జయంతి వేడుకలను నిర్వహించారు.

( పిటీసీ)

ఎంపీ డాక్టర్ మల్లు రవి – కేంద్ర పథకాలు

కేంద్ర ప్రభుత్వ పథకాలను గ్రామీణ ప్రజలకు సకాలంలో అందించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని నాగర్‌కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి కోరారు. జిల్లా కలెక్టరేట్ లో జరిగిన దిశ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ప్రయోజనాలను లబ్దిదారులకు చేర్చాడంలో జాప్యం తగదన్నారు. జాతీయ భద్రత మిషన్ , కిసాన్ సమ్మాన్ నిధి , ముద్ర, బేటీ బచావో-బేటీ పడావో , ప్రధానమంత్రి ఆవాస్ యోజన , ఉపాధి హామీ , స్వచ్ఛ భారత్ మిషన్ , దీన్ దయాల్ ఉపాధ్యాయ యోజన లాంటి 30 రకాల కేంద్ర పథకాలు గ్రామీణ పేదల జీవన ప్రమాణాలు పెంచడంలో దోహదపడతాయన్నారు. సమావేశంలో ఎమ్మెల్యేలు డాక్టర్ వంశీకృష్ణ , డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి , కలెక్టర్ బదావత్ సంతోష్ , జిల్లా అటవీ శాఖ అధికారి రోహిత్ , అదనపు కలెక్టర్ సీతారామారావు తదితరులు పాల్గొన్నారు.

( పిటీసీ)

నాగర్ కర్నూల్ - స్వచ్ఛత హీ సేవ

నాగర్‌కర్నూల్ జిల్లాలో స్వచ్ఛతా హి సేవా కార్యక్రమం విజయవంతంగా అమలు జరుగుతోంది. జిల్లాలోని 464 గ్రామపంచాయతీలు , నాలుగు మున్సిపాలిటీల్లో స్వచ్ఛత కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేసి విద్యార్థులు, మహిళలు, యువకులకు పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తున్నారు. ఈ సందర్భంగా జిల్లా పంచాయతీ అధికారి రామ్మోహన్ రావు ఆకాశవాణితో స్వచ్ఛతాహి సేవ కార్యక్రమాల అమలు గురించి వివరించారు.

( పిటీసీ)

బైట్: రామ్మోహన్ రావు

సీ వీ ఆనంద్ - డీజే

డీజేలు, టపాసుల వాడకంపై హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీ వీ ఆనందర్ రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. హైదరాబాద్ , సైబరాబాద్, రాచకొండ పోలీస్ అధికారులు , జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి, కాంగ్రెస్ రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్ , బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ , ఎంఐఎం ఎమ్మెల్యేలు, వివిధ పార్టీల ప్రతినిధులు , మత పెద్దలు సమావేశంలో పాల్గొన్నారు. అందరి అభిప్రాయాలను ప్రభుత్వానికి నివేదిస్తామని సమావేశం అనంతరం నగర పోలీస్ కమిషనర్ సీ వీ ఆనంద్ మీడియాకు తెలిపారు.

( డెస్క్ )

వరంగల్...కొనుగోలు కేంద్రాలు

వరంగల్ జిల్లాలో వానకాలం ధాన్యం కొనుగోళ్లకు పటిష్ట కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేసినట్టు జిల్లా వ్యవసాయ అధికారిణి అనురాధ ఆకాశవాణికి తెలియచేశారు. ఈ సీజన్లో మొత్తం 2.40 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే అవకాశం ఉందని చెప్పారు.

( పిటీసీ)

సౌండ్ బైట్.. వరంగల్ జిల్లా వ్యవసాయ శాఖాధికారిణి అనురాధ

సూర్యాపేట- స్పెషల్ స్టోరీ

గత పది సంవత్సరాలుగా సూర్యాపేట పురపాలక సంఘం పరిధిలో స్వచ్ఛ భారత్ మిషన్ గురించి ఎన్విరాన్ మెంట్ ఇంజనీర్ శివ ప్రసాద్ ఆకాశవాణి ప్రతినిధితో మాట్లాడారు.

(పిటీసీ)

Byte.... శివ ప్రసాద్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్